# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం | 4 | జూలై | 2025 | పేజీలు: 6


## సింగరేణిలో
## పచ్చదనం పెంపుదలకు కన్హా ఆశ్రమం



5

## వినూత్న దిశగా విద్యార్థుల ప్రయాణానికి
# ఆరోగ్య పాఠశాల





## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**రెండో విడత ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ప్రారంభం**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 3 (ప్రజాజ్యోతి):** ఆరోగ్య పాఠశాల, ఆరోగ్య కళాశాల కార్యక్రమం విద్యార్థులు ఒక వినూత్న దిశగా ప్ర యాణం చేసేందుకు ఎంత దో హదపడుతున్నాయని, ఈ కా ర్యక్రమం వల్ల విద్యార్థుల ఆరో గ్య పరిస్థితులు మరింత మె రు గు పడుతున్నాయని అదిలా బాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ఆరోగ్య పాఠ శాల ఉన్నత భవిష్యత్తు కై, ఆ రోగ్య కరమైన అలవాట్లు తెచ్చి పెడుతుంది అని అన్నారు. రెం డవ విడత ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం జిల్లా కేం ద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రణదీవెనగర్ లో ప్రా రంభించారు. ఈ సందర్భంగా ఆరు సూత్రాల పై రూపొందిం చిన పుస్తకాలను ఆవిష్కరిం చి, విద్యార్థులు ప్రదర్శించిన మొబైల్ వాడకం పై వచ్చే అ నారోగ్య సమస్యల పై స్క్రిప్ట్ ను తిలకించి విద్యార్థులను అ భినందించారు.

మిగతా 2లో..



## అసాంఘిక కార్యకలాపాలపై
# ఉక్కు పాదం మోపాలి




- గ్రామాల్లో నిఘా నేత్రాలు ఏర్పాటు అయ్యేలా చూడాలి
- అసాంఘిక శక్తులను అణచివేయాలి
- విపిఓ విధానాన్ని పటిష్టంగా అమలు చేసి సమాచారాన్ని సేకరించాలి.
- రానున్న పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరు పూర్తిగా సంసిద్ధమై ఉండాలి.
- వర్టికల్స్ క్రమం తప్పకుండా ఎటువంటి పెండెన్సీ లేకుండా నిర్వహించాలి.
- మండలంలో గంజాయి లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.
- అసంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలి.
- పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా నడుచుకోవాలి
- అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

6

# మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి

## కూలిన ఓపెన్ బావి



6

# వినూత్న దిశగా విద్యార్థుల ప్రయాణానికి ఆరోగ్య పాఠశాల

(మొదటి పేజీ తరువాయి...)



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య పాఠశాల ఆరోగ్య కళాశాల కార్యక్రమం: ఒక వినూత్న దిశగా ప్రయాణం చేసేందుకు ముందడుగు వేసిందని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలోని 251 పాఠశాల కళాశాలల్లో జ రుపు కుంటున్న ఆరోగ్య పాఠశాల– ఆరోగ్య కళాశాల కార్యక్రమం, విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించి, వారి భవిష్యత్తుకు బలమైన పునా దులను ఏ ర్పరిచే దిశగా ముందుకు వెళు తుం దని, ఈ కార్యక్రమం ద్వా రా విద్యార్థులకు శారీరక, మా నసిక, ఆహార సంబంధిత ఆరో గ్యంపై అవగాహన కల్పించబ డుతోందన్నారు. పిల్లలు ఆరో గ్యంగా ఉంటే, వారు బోధించే విద్యను ప్రభావవంతంగా గ్రహించగలుగుతా రని ఇదే రీతిలో వారు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించ గలుగు తారన్నారు. దేశ వ్యాప్తంగా ప్రాధాన్యత గల నీతి అయోగ్ స మావేశం ఇటీవలే జరిగిందని ఇందులో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారని అన్నారు. ఆ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కూడా హాజరై, "తెలంగాణ 2047" అనే దృక్కోణాన్ని (విజన్ డాక్యుమెంట్) ప్రవేశ పెట్టార ని కలెక్టర్ ఈ సందర్భంగా తెలి పారు.తెలంగాణ 2047 విజన్ యువత పాత్ర ఆ డాక్యుమెం టరీ ప్రకారం, తెలంగాణరాష్ట్రం వచ్చే 10 సంవత్స రాలలో 1 బి లియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి 3 బిలియన్ డాల ర్ ఎకానమీగా మారే లక్ష్యాన్ని నిర్దేశించుకుందన్నారు. యువత ఈ మార్పులో కీలక పాత్ర పోషించాలని, ప్రస్తుతానికి దేశ జనాభాలో అత్యధిక శాతం యువతే ఉన్నారని, ఇది మనకు ఒక గొప్ప అవకాశంగా మారుతుందని అయి తే దీనిని వాడుకోవాలంటే విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ఈ సంవ త్సరం ప్రత్యేకత కేవలం కార్య క్రమాన్ని జరుపుకోవడం మాత్రమేకాకుండా విద్యార్థులలో సమగ్ర అభివృద్ధి నాలెడ్జ్ తో పాటు ఆరోగ్యం అనే భావనను నాటేందుకు ప్రత్యేక కార్యక్రమా లు నిర్వహించబోతున్నామని, విద్యార్థులు ఒక ప్రాజెక్టును త యారు చేసే సమయం, ఖర్చు, అమలులో వచ్చే ప్రత్యక్ష శిక్షణ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండేలా చేస్తామని, ఈ కార్యాచరణ ద్వారా మన రాష్ట్ర లక్ష్యాలను సాధిం చడంలో విద్యార్థులు కీలక బలంగా మా రతారని ఆశిస్తున్నానన్నారు. ఈ సారి హై స్కూల్ తో పాటు అప్పర్ ప్రైమరీ స్కూల్ కూడా ఈ కార్యక్రమంలో చేర్చడం జరిగిందని, జిల్లాలో 251 స్కూళ్ల లో దాదాపు 40 వేల మంది విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని గురువారం నుండి 2025 డిసెంబర్ 31 వరకు 6 నెలల పాటు నిర్వహించడం జరుగుతుందన్నా రు. ప్రతీ నెల సమావేశాలు నిర్వహించి స్టూ డెంట్ చాంపియన్ లకు సర్టిఫి కెట్స్ అందిం చడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బిఐ ఆధ్వర్యంలో గురువారం రణ దివెనగర్ జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలలో నిర్మించిన మరుగు దొడ్లు, సానిటరీ నా ప్కిన్ మిషన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించి అనంతరం విద్యా ర్థులకు సైకిల్స్‌ను అందజేసి మొక్కలను నాటారు. ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా డిపిఆర్ ఓ ఆధ్వర్యంలో సారధి కళాకారులచే వారి ఆట పాటలతో అవగాహన కార్యక్ర మాల్లో పాల్గొని అవగాహన కల్పిస్తున్నారు.విద్యా వైద్యం,డి పిఆర్ ఓ, డిడబ్ల్యుఓ, ఆయుష్, ఆర్‌బి ఎస్‌కె శాఖల ద్వారా ఆయా శాఖలకు సంబం ధించి న అంశాలపై కూడా అవగాహ న కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆరు రోజుల పాటు ఆరు ఒక్కొక్క రోజూ ఒక్కో అంశంపై కార్యక్రమాలు నిర్వ హించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వి ద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ ఎచ్ ఎస్ హెచ్ ఎం లక్ష్మణ్, ఆర్ ఎం రాంచందర్ రావు, లీ డ్ బ్యాంక్ మేనేజర్, అమ్మ ఆ దర్శ పాఠశాల ఛైర్మెన్ గంగా సాగర్, పాల్గొన్నా రు.

# పూర్తి రాయితీతో రైతులకు కంది, జొన్న విత్తనాల పంపిణీ



**కాగజ్ నగర్, రూరల్ జూలై 3 (ప్రజాజ్యోతి ):** కాగజ్నగర్ మండలంలోని చారిగాం గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా రైతులకు కంది మరియు జొన్న విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు కాగజ్నగర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు. వ్యవసాయ అధికారి రామకృష్ణ రైతులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను రైతులు ఉపయోగించుకొని మంచి దిగుబడిలో సాధించి ఆదాయం పెంచుకోవాలని కోరారు. పంటల విషయంలో వ్యవసాయ శాఖ వారిని సంప్రదించి సలహాలు తీసుకోవాలని తెలిపారు. సబ్సిడీ విత్తనాలు కావలసిన రైతు సోదరులు పట్టా పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు తీసుకొని తమను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

# గురుకులంలో లయన్స్ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరం




**బెల్లంపల్లి, జూలై 3 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ కాసిపేట గురుకులంలో గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ యశ్వంత్ చంద్ర ,డాక్టర్ వంశీ విద్యార్థులు పరీక్షించి అవసరమైన మందులను అందజేశారు. అలాగే ఆప్తమాలజిస్ట్ డాక్టర్ అంజయ్య విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు అరుణ సుందరి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించమన్నారు. ప్రిన్సిపాల్ ఊటూరిసంతోష్ కుమార్ మాట్లాడుతూ వైద్య శిబిరం వల్ల విద్యార్థులు మరింత ఆరోగ్యంగా ఉండి చదువులో ఎలాంటి ఆటంకం లేకుండా ముందుకు వెళ్తారు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ ఆదర్శ వర్ధన్ రాజు, విమెన్ ఎంపవర్మెంట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎర్ర సువర్ణ , మెడికల్ కోఆర్డినేటర్ సిహెచ్ .సుదర్శన్ సభ్యులు ప్రభాకర్ ,సమ్మయ్య ,నరసయ్య మహేశ్వర్ రెడ్డి ,జయ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**సిర్పూర్ (యు ), జూలై 3 (ప్రజాజ్యోతి):** సిర్పూర్ (యు) మండలంలోని రఘాపూర్ పంచాయతీ పరిధిలోని పిట్టగూడ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథరావు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే బిల్లులు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల సాకారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇండ్ల మంజూరుపత్రాలను అందజేశారు. మాజీ ఎంపీటీసీ తొడసం లక్ష్మీబాయి, గ్రామ పెద్దలు అడ సుదర్శన్ పాల్గొన్నారు.

# ఆపద్బాంధవులు లింగా "పూర్" వాసులు



**కడెం, జూలై 3 (ప్రజాజ్యోతి):** కడెం మండలం లింగాపూర్ గ్రామస్తులు ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారు. గ్రామంలో పేదరికంలో ఉన్నా ఎవరికైనా ఏ ఆపద వచ్చినా ఊ రంతా ఒక్కటై తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. గ్రామంలో నిరుపేద కుటుంబం లో ఉండి ఏ సమస్య ఎదురైనా లింగా "పూర్" ఏకమవుతున్నారు. సంఘటితం గా గ్రామ ప్రజ లు ఓ వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసుకొని ప్రతిరోజూ అందరి సుఖ సంతోషాలు పంచు కుంటున్నారు. ఊరు వా ట్సాప్ గ్రూపుల్లో ఒక మెసేజ్ రాగానే గ్రామంలోని నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువకులు, విదేశాల్లో ఉన్నవారు తదితరులు స్పందిస్తూ వారికి తోచినంత ఆర్థిక సాయంతో ఆపదలో ఉన్న వారికి చేసి అండగా నిలుస్తున్నారు. గత 4 రోజుల క్రితం స్థానిక బందపెల్లి బుజ్జి బాబు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన గత కొన్ని రోజులు లింగాపూర్ గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మి కుడిగా పని చేసిన గ్రామ ప్రజ లకు అందరికీ సుపరిచితుడు అయ్యాడు. ఆయనికి ఆరోగ్య సమస్య తో చనిపోవడంతో, వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పో యింది. ఈ విషయాన్ని గమనించిన లింగాపూర్ గ్రామ స్తులు ఎలాగైనా సాయం చేసి కుటుంబానికి అండ దండలు అందచేయాలనే ఉద్దేశంతో ఊరంతా ఒక్కటై సుమారుగా 30వేల రూపాయలతో పాటు 1.5 0 క్వింటాళ్ల బియ్యాన్ని బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. గ్రామస్తులు బాధితుని ఇంటికి వెళ్లి వారికి సాను భూతిని తెలిపి సరుకులు అందించారు. ఇందులో గ్రా మస్తులు, తదితరులు పాల్గొ న్నారు.

# జివో 49పై జరిగిన రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూలై 3 (ప్రజాజ్యోతి):** గిరిజన ఆదివాసులకు సంబంధించిన 49 జీవోపై హైదరాబాదులోని సెక్రటేరియట్ గురు వారం జరిగిన రివ్యూ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ పాల్గొన్నారు. ఈ సమావేశం మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన జరుగగా ఫారెస్ట్ ఉన్నత అధికారులతో పాటు పర్యాటక జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కతో కలసి చర్చించారు ఇటీవల రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివాసులకు ఇచ్చిన మాట ప్రకారం గురువారంఫారెస్ట్ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ జోన్ కారిడార్ ఏర్పాటు, జీవో 49 రద్దు అంశంతో పాటు అడవుల జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని వివిధ అంశాలపై చర్చించారు.త్వరలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలసి, ఓ కమిటీని ఏర్పాటు చేసి చర్చలు జరుపుతామని ఖానాపూర్ ఎమ్మెల్యేబొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్ పి.సువర్ణ, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణు గోపాల చారి ఫారెస్ట్ ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఇక ఆయన కళ్ళు సజీవం



**బెల్లంపల్లి, జూలై 3 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీకి చెందిన కందుకూరి తిరుపతి కళ్లను ఆయన కుటుంబ సభ్యులు ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. తిరుపతి ఓ ఇంటిపై కప్పు సరిచేస్తుండగా ప్రమాదవ శాత్తు కింద పడ్డాడు. గమనించిన స్థానికు లు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. వరంగల్ ఆస్పత్రిలో చికిత్స పొం దుతూ గురువారం మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యుల ఆమోదంతో ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి ఆయన కళ్లను అందజేశారు.

# టైగర్ క్యారిడార్ పేరుతో వచ్చినా 49 జివో రద్దు చేయాలి

- మంత్రి సీతక్కను ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా, ట్రైబల్ మినిస్టర్ గా నియమించాలి
- ఆదివాసి సంఘాల రౌండ్ టే బుల్ సమావేశంలో తీర్మానం



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 3 (ప్రజాజ్యోతి):** ఆదివాసులను అడవుల నుం డి దూరం చేసే జిఓ 49 ను ర ద్దుచేసి, హరితహారం పేరిట పోడు భూముల్లో మొక్కలు నాటడాన్ని ఆపివేయాలని, మంత్రి సీతక్కను ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా, ట్రైబల్ మినిస్టర్ నియమించాలాని ఉట్నూర్ మండల కేంద్రంలోని ఆదివాసి భవనంలో గురువారం ఆదివాసి సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆదివాసి హ క్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి 20 ఆదివాసి సంఘాల ప్ర తినిధులు హాజరయ్యారు. మంత్రి సీతక్కను జిల్లా ఇన్చార్జి మంత్రిగా యధావిధిగా కొనసా గిస్తూ, గిరిజన సంక్షేమ శాఖను అప్పగించాలనే ప్రధాన డిమాం డ్ తో ఈ రౌండ్ టేబుల్ సమా వేశం కొనసాగింది. ఆదివాసి గిరిజన చట్టాలపై పూర్తి అవ గాహన ఉన్న రాష్ట్ర మంత్రి సీతక్కను ఇన్చార్జి మంత్రిగా తొలగించడంతో ఆదివాసి జి ల్లాగా పేరు ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు అభివృద్ధి ప రంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని, తెలంగాణ వచ్చాక గత పదేళ్లలో ఆదివాసీల అభి వృద్ధి కోసం అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు ఎ లాంటి చర్యలు తీసుకోలేదని, ఆదివాసీల జీవన విధానంపై అవగాహన లేని వ్యక్తులకు అప్పటి ప్రభుత్వం మంత్రి పదవులు కట్టబెట్టిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇన్చార్జి మంత్రిగా సీతక్క ఆదివా సి గూడాలను అభివృద్ధి చేశార ని, ఇప్పటికే గ్రామాల్లో మౌలిక వసతులతో పాటు అంతర్గత రహదారుల నిర్మాణాలు జరి గాయని పలువురు ఆదివాసి సంఘాల నేతలు తెలిపారు. రాష్ట్రంలో ఆదివాసీలు ఎక్కువ గా ఉన్నారూ కాబట్టి ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలతో పాటు వారి స్థితిగతులు పూర్తిగా తెలిసినా సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖ కేటాయిస్తే మా బతుకులు మారుతాయని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా సీతక్క ఉన్న ప్పుడు ఆదివాసిగూడలో గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పెందోర్దాది రావ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో షెడ్యూల్ 5 ప్ర కారం గిరిజనుల హక్కులు కా పాడుట, జీవో 49 రద్దుతో పా టు మంత్రి సీతక్కను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమిస్తూ, గిరిజన సంక్షేమ శాఖను కేటాయించాలని ఆదివాసి సంఘాల నేతలు తీర్మానించారు. గురువారం రోజు అన్ని సంఘాలతో సమావేశమై ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆది లాబాద్ జిల్లా సార్ మేడి మెస్రందుర్గు, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణే ష్, తోటి సంఘం రాష్ట్ర అధ్య క్షులు మర్సు కొల తిరుపతి, రాజ్ గోండ్ సేవాసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ విషయం రావ్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన పూసం సచిన్, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొడప నగేష్, తుడుం దెబ్బ జిల్లా అ ధ్యక్షులు పెందోర్ దాదిరావ్, రా జ్ గోండ్ ఉద్యోగుల సంఘ జి ల్లా అధ్యక్షులు మెస్రం శేఖర్, తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్య క్షులు సోయం జంగు, కూడ్మేత తిరుపతి, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యద ర్శి సేద్మకి రామారావు, కొలం సంగం వ్యవస్థాపక అధ్యక్షులు కొడప సోనేరావ్, ప్రధాన్ సం ఘం జిల్లా అధ్యక్షులు ఉయక సుదర్శన్,నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా నాయకులు త ట్రా అర్జున్, తుడుందెబ్బ జిల్లా గౌరవ అధ్యక్షులు పంద్రం జై వంత్ రావ్, ఏటీఎం జిల్లా ప్ర ధాన కార్యదర్శి కుంరం బాజీ రావ్, ఎటి ఎఫ్ జిల్లా అధ్యక్షు లు పెందోర్ అర్జున్, ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్య క్షులు గోడం రేణుక, ప్రధాన కార్యదర్శి పెందోర్ పుష్ప రాణి, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పెందోర్ సంతో ష్, ప్రధాన కార్యదర్శి సలాం వ రుణ్,వర్కింగ్ ప్రెసిడెంట్ కనక గణేష్, జై భరత్ జిల్లా అధ్యక్షు లు పెందోర్ దీపక్, జైయస్ నాయకులు ఆడ హన్మంత్, ఇంద్ర వెల్లి రాగల్ జెండ అధ్యక్షులు తొడసం నాగోరావ్, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు. పూర్కా బాబురావ్, ఆత్రం రవీంద ర్, కనక ప్రభాకర్, కొలం సంఘం రాష్ట్ర కోశాధికారి ఆత్రం ముకుంద్ రావ్, ఆదివాసీ నాయకులు లలిత బాయి, వెట్టి మనోజ్, త్రిమూర్తి, కనక హన్ను, పూసం ఈశ్రు,జూగ్నక భర త్, గేడం భరత్, మెస్రం మోతి రామ్ తదితరులు పాల్గొన్నా రు.

## జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ కమిటీలో మాదిగలకు చోటు కల్పిం చకపోవడం అవమానమే

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 3 (ప్రజాజ్యోతి):** జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమి టీ లో మాదిగలకు చోటు కలి పించక పోవడం మాదిగలను అవమాన పరచడమే నని, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిన్న జిల్లా కలెక్టర్ నియమించిన ఎస్సీ, ఎస్టీ, జిల్లా విజిలెన్స్ కమిటీలో ఐదుగురు సభ్యులకు 3 ఎస్టికి, 2 ఎస్సీకి ఇచ్చారు మాకు అభ్యంతరం లేదు కానీ అందులో దళిత జనాభాలో మెజార్టీ మాదిగలకు అవకాశం కల్పించకుండా తీవ్రమైన అన్యాయం నిర్లక్ష్యం చేశారు ఇది మా ఆవేదన..జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సాంఘిక అసమానతలతో నిత్యం ఏదో ఒకచోట కుల వివక్షకు,అన్యాయాలకు దౌర్జన్యాలకు, అవమానాలకు, ఈసడింపులకు, గురవుతున్నది క్రైమ్ గణాంకాల ప్రకారం మాదిగలే ఎక్కువ ఉంటారు.. మా వర్గాల పక్షాన ఆ యొక్క కమిటీలో చోటు కల్పించకుండా మా గొంతు వినిపించకుండా న్యాయం ఏ విధంగా చేస్తారో కలెక్టర్ గారు సమాధానం చెప్పాలి, ఇందులో ఎస్టి లంబాడి సామాజిక వర్గం వారికి కూడా అవకాశం రాలేదు కారణమేంది, ఇకనైనా కమిటీలో అవకాశం కల్పించండి లేనిపక్షంలో కమిటీని పూర్తిగా రద్దు చేసి మరో మారు అందరికీ సామాజిక న్యాయం జరిగే విధంగా కమిటీని నియమించండి,, లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్యులకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి తప్పకుండా ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాము.. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బరుకుంట సుభాష్ మాదిగ, మండల అధ్యక్షులు, చిట్టి రవి మాదిగ, జన్నారపు సాయి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కల్లేపల్లి రాజు మాదిగ, కాశీపాక విష్ణు మాదిగ, నల్ల గంగన్న మాదిగ, బరుకుంట ఎర్రన్న మాదిగ, దర్శనాల పోశెట్టి మాదిగ, సుంకే అనిల్ మాదిగ, ఆరెపల్లి రవి మాదిగ, గంగాధరీ గంగయ్య మాదిగ,ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం.. ఉమేష్ సంస్కారం







- సమస్యలకు సమాధానం చట్ల ఉమేష్
- బోథ్‌లోని ఒకటో వార్డు కాలనీ సమస్యలకు కేరాఫ్ అడ్రస్
- సొంత డబ్బులతో సమస్యకు పరిష్కారం.
- ఉమేష్ నీ సేవలు మరువలేనివి
- బోథ్ పట్టణ ఒకటవ వార్డ్ కాలనీ వాసులు

**బోథ్, జూలై 3 (ప్రజాజ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని ఒకటో వార్డులో పిచ్చి మొక్కలు, ముళ్లపోదాలు ఏపుగా పెరిగడం తో రాత్రుల్లో అడవి పందులు వస్తున్నాయి. అలాగే చెత్తాచెదారం పేరుకుపోవడంతో మురుగు వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని కాలనీ యువకులు పెద్దలు సొసైటీ డైరెక్టర్, సామాజిక సేవకులు చట్ల ఉమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఉమేష్. గురువారం సమస్యకు పరిష్కారం చూపుతానని వారికి హామీ ఇవ్వడమే కాకుండా తన సొంత డబ్బులతో సమస్యను పరిష్కరించారు. రోడ్డు పక్కన పెరిగిన ముళ్లపొదలను, పిచ్చి మొక్కలను, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని జేసీబీ తో తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. దీంతో కాలనీవాసులు యువకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.



## ప్రైవేట్ బ్యాంకుల లోన్ అధికారుల వేధింపులకు నిరసన



**బెల్లంపల్లి, జూలై 03 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి పట్టణంలో పలు ప్రైవేట్ బ్యాంకుల అధికారులు లోన్ కట్టాలంటూ తమను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ పలువురు మహిళలు బెల్లంపల్లి పట్టణం స్థానిక అశోక్ నగర్ బస్తీలో నిరసన తెలిపారు. గురువారం రోజున ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము వద్దు అని చెప్పినా తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని చెప్పి బలవంతంగా లోన్లు ఇచ్చిన అధికారులు ఇప్పుడు కొన్ని రోజులు ఆగి కడుతామని చెబితే ఇప్పుడే కట్టమంటూ ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. తమ గ్రూప్ లలో ఎవరైనా ఒక మహిళ ఏవైనా ఆనుకోని సమస్యల వల్ల డబ్బులు కట్టకపోతే అందర్నీ వేధిస్తూ టార్చర్ చేస్తున్నారని వాపోయారు. అధిక వడ్డీలు వసూలు చేస్తూ తమపై పెనుబారం మోపుతున్నారని, ప్రస్తుతం డబ్బులు లేవు తర్వాత కడతామని చెప్పినా వారు వినిపించుకోకుండా ఆడ వాళ్ళమని కూడా చూడకుండా ఇష్టారీతిన మాట్లాడుతూ మానసికంగా వేదనకు గురి చేస్తున్నారని తెలిపారు. మహిళలు ఒంటరిగా ఉన్న సమయంలో వచ్చి డబ్బులు కడితేనే వెళ్తామంటూ ఇబ్బంది పెడుతారని అన్నారు. డబ్బులు కట్టకుంటే చనిపోమ్మంటు బయపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు వారు స్పందించి తమకు వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని వేడుకున్నారు.

## వాహనదారులు సరైన పత్రాలను కలిగి ఉండాలి

*మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి*



**రామకృష్ణాపూర్, జులై 3 (ప్రజాజ్యోతి):** వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువ పత్రాలను కలిగి ఉండాలని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం కురుమపల్లి అండర్ బ్రిడ్జి వద్ద పట్టణ ఎస్సై జి రాజశేఖర్ తో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్బంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెల్ తప్పక ధరించాలని, వాహన దారులు రాంగ్ రూట్లో ప్రయాణించరాదని, కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని కోరారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. తనిఖీలలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఎల్ఓలు హాజరు కావాలి



**జైనూర్, జూలై 3 (ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా జేనూర్ మండలంలోని బిఎల్ఓలకు (బూత్ స్థాయి అధికారులకు) శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి 5 గంటల వరకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జైనూర్ తాసిల్దార్ ఆడబీర్షావ్ తెలిపారు. ఒక్కరోజు శిక్షణకు అందరు బిఏల్ఓలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. బిఎల్వోలకు ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

- ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో ఫీజు నియంత్రించాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కా ర్యదర్శి గేడం కేశవ్



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 3 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గేడం కేశవ్ డిమాండ్ చేశారు. గురువారం అఖిల భారత వి ద్యార్థి సమాఖ్య ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జాద వ్ గణేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గేడం కేశవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జూనియర్ కళా శాలలో మధ్యాహ్న భోజనం ప థకం అమలు చేస్తాం అని హా మీ ఇవ్వడం జరిగిందని, ఆ హా మీ అమలు చేయకుండా వి ద్యార్థులకు మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వ చ్చిన తర్వాత మధ్యాహ్న భో జనం అమలు చేస్తా అని చెప్పి ఈ ప్రభుత్వం కూడా విద్యార్థు లకు మోసం చేస్తుందని అన్నా రు. దూర ప్రాంతాల నుంచి ఇం టర్ చదువు కోవడానికి విద్యా ర్థులు వస్తారని, విద్యార్థుల భ విష్యత్తు దృష్టి సారించి తక్షణ మే మధ్యాహ్నం భోజనం అం దించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజు నియంత్రించాలని, అఖిల భారత వి ద్యార్థి సమాఖ్య ఏఐ ఎస్ ఎఫ్ జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తు న్నామన్నారు. లేని పక్షంలో రా ష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్య క్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్ర భుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు తరుణ్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ శైలజ, వి ద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన వసతులు కల్పించాలి

*ఐటిడిఏ పిఓ ఖుష్బు గుప్త*



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 3( ప్రజా జ్యోతి ):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్త ఆకస్మికంగా సందర్శించారు. వంటగది, స్టోర్ రూమ్, రికార్డులను పరిశీలించి పిఓ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న బోధన, మౌలిక సదుపాయాలు, భోజన ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని పిఓ ఆదేశించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్శనలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా చిల్డ్రన్స్ పార్క్

*పట్టించుకోని అధికారులు: నల్లుల సంగీత*



**బెల్లంపల్లి, జూలై 3 (ప్రజాజ్యోతి):** బెల్లంపల్లి పట్టణం లోని సుభాష్ నగర్ – 65 డిప్‌కి మార్గ మధ్యలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ నిరూపయోగంగా మారిందని బెల్లంపల్లి పట్టణ బీజేపీ నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత ఆరోపించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పార్క్‌లో పిచ్చి చెట్లు పెరిగి భయంకరంగా ఉందని, మున్సిపల్ అధికారులు పట్టించుకోని దుస్థితి.. . ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల బకాయిలు విడుదల చేయాలి

- ప్రభుత్వ నిర్లక్ష్యం, బకాయిలు విడుదల కాక రోడ్డున పడ్డ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు.
- కేవీపీఎస్, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి




**వాంకిడి, జులై 3( ప్రజా జ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రాష్ట్రవ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ పాఠశాలలకు పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసి ఆయా పాఠశాలను పున ప్రారంభించాలనీ విద్యార్థులకు నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈ రోజు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేవిపియస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల.కార్తీక్ దళిత, గిరిజన పేద వర్గాల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో నాణ్య మైన విద్యను అందించేందుకు కోసం ప్రభుత్వ నిధులతో ఉచిత విద్యను అందించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన బెస్ట్ ఎవైల బుల్ పథకం ద్వారా గత అనేక ఏండ్లుగా వేలాదిమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సకాలంలో బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం వలన స్కూళ్లు మూతపడే ప్రమాదం ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాఠశాలల నిర్వహణకు నిధులు కేటాయించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతి పొందిన ప్రైవేట్ స్కూళ్లలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ప్రభుత్వం చెల్లించే ఫీజులతో ఉచితంగా విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా చెల్లించాల్సిన ఫీజు బకాయిలను చెల్లించక పోవడంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఈ నెల 20 వరకు పాఠశాలలు తెరిచే పరిస్థితి లేదని, స్కూళ్ల యాజమాన్యాలు ఆందోళనలో ఉన్నారని అన్నారు. ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్చలు జరిపి బకాయి పడ్డ 154 కోట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం రెండేళ్లుగా ఫీజులు చెల్లించక పోవడంతో స్కూళ్ల యాజమాన్యాల పై ఆర్థిక భారం పడుతోందని, విద్యార్థులను స్కూళ్లల్లోకి రానీయకుండా కొత్త అడ్మిషన్లు సైతం నిరాకరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా బకాయిలు చెల్లించక పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా 180 ప్రైవేటు స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ విద్యా ర్థులు 26 వేల మంది చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాదికి డే స్కాలర్ కు రూ.28 వేలు, రెసిడెన్షియల్ కు రూ.42 వేలు చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. తక్కువ ఫీజులోనే చదువు, భోజనం, దుస్తులు, పుస్తకాలు, వసతి కల్పిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా తక్షణం ప్రైవేటు స్కూళ్లకు చెల్లించాల్సిన రూ.154 కోట్లను చెల్లించాలని లేకపోతే విద్యార్థి దళిత గిరిజన యువజన సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు.

# రైతులకు సమయానికి, సరిపడా ఎరువులు అందించాలి

- ఎరువులు పంపిణీ లో రైతులు ఇబ్బందులు పడవద్దు
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- జైనథ్ పిఏసిఎస్ ను సందర్శించి ఎరువుల తనిఖీ



**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 3 (ప్రజాజ్యోతి):** జైనథ్ మండల కేంద్రంలోని ప్రా థమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్)నీ జిల్లా క లెక్టర్ రాజర్షి షా గురువారం ఆ కస్మికంగా సందర్శించి ఫెర్టిలైజ ర్ స్టాక్ నీ పరిశీలించారు. ఎరువులు ప్రస్తుతం నిలువ ఉన్న యూరియా, డిఏపి నీ రైతుల కు ఎలాంటి ఇబ్బందులు లే కుండా సకాలంలో పంపిణీ చే యాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులకు అవస రమైన ఎరువులను ఎల్లప్పు డు సరిపడా నిల్వలు అందు బాటులో ఉంచాలని ఆదే శిం చారు. తనిఖీ లో భాగంగా కలె క్టర్ వెంట పిఏసిఎస్ చైర్మన్ బాలురీ గోవర్ధన్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి పూజ జంగమ్వర్, సిఈఓ , ఏఈఓ , రైతులు తదితరులు పాల్గొన్నా రు. అనంతరం జైనథ్ కెజిబివి ని ఆకస్మికంగా తనిఖీ చేసి వి ద్యార్థులకు మెనూ ప్రకారం అందిస్తున్న ఆహారం వివరాలు, వంటగది, తదితర పరిశీలించి, విద్యార్థులతో భోజనం చేస్తూ ముచ్చటిస్తూ బాగా చదువు కో వాలని, మళ్ళీ కేజీబీవి సందర్శించినప్పుడు మీరు నేర్చుకు న్న అభ్యాస సామర్థ్యాల పై, ఇంగ్లీష్ లో మాట్లాడడం, చద వడం పై అడిగి తెలుసు కుంటా నని అన్నారు. చదువు పై ప్ర త్యేక శ్రద్ధ వహించి, ఆరోగ్య పా ఠశాలలో పొందుపరిచిన ఆరు సూత్రాల పై అవగాహన చేసుకోవాలని విద్యార్థులకు తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు, ఉపాద్యా యులు, తదితరులు ఉన్నారు.

# 1116 మంది కళాకారులచే 30 గంటల ప్రదర్శన



**బెల్లంపల్లి, జూలై 3 (ప్రజాజ్యోతి):** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జె.బి కల్చర్ ఆర్ట్స్ సోసైటీ వరంగల్ ఆధ్వర్యంలో శని, ఆదివారం రోజులలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ కొరకై సకల కళల సంబరాల జాతర 2025, 1116 మంది కళాకారులచే 30 గంటల ప్రదర్శనలు కార్యక్రమంకు సంభందించిన పోస్టర్ అవిస్కరణ బెల్లంపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ అఫీస్ లో మాజీ జడ్పీటీసీ, బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచెందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దావా రమేష్ బాబు రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్ చేతులమీదుగా అవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జై బి కల్చర్ ఆర్ట్స్ సోసైటీ అధ్యక్షులు జాడాల శివ, సంస్థ ప్రధాన కార్యదర్శి పి ఆర్ ప్రసాద్, మంచిర్యాల జిల్లా నృత్య కళ సమాఖ్య సభ్యులు రామగిరి అర్జున్, వెల్పుల రమేష్, అద్దూరి గిరి, అడ్డగూరి లక్ష్మణ్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం పట్టణ అధ్యక్షులు జంజర్ల దినేష్ కుమార్, నటరాజ డాన్స్ అకాడమీ నాట్యచారి అర్చన, బొంకురి రాంచెందర్, సకినాల రాజేశ్వర్ రావు, గాయకులు జెంగిలి బాలకృష్ణ, రాములు మరియు వివిధ రంగాల కళాకారులు పాల్గొన్నారు.

# అన్నిదాలకంటే అన్నదానం గొప్పది




**బెల్లంపల్లి, జూలై 3 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం గురువారం రోజున కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మఒడి ఎన్‌జిఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 334వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈరోజు పేరు చెప్పుకోని గుప్తా దాత (సౌది)పూర్తి సహకారంతో సుమారు 200 మందికి అన్నదానం చేశారు. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 334వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయ వం తంగా సాగింది. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషా న్నిచ్చిం దన్నారు. అతిథులుగా బాలాజీ సోనీ, కమల్ బజాజ్, శేకుంతల మోధాని, విజయలక్ష్మి లోయా, గీత లడ్డా అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, అమూల్య, జంజర్ల దినేష్ కుమార్, మేడిపల్లి రమేష్, ఎండీ యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కి సమ్మె నోటీస్

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 3 (ప్రజాజ్యోతి):** ఏఐటియుసి అనుబంధం తె లంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మెరుగుచిరం జీవి ఆధ్వర్యంలో ఈ నెల జులై 9న దేశ వ్యాపితంగా జరిగే సమ్మెకు సంబంధించిన నోటీస్ ను ఆదిలాబాద్ మున్సిపల్ క మిషనర్ సివిఎన్ రాజుకి అందజేశారు. మున్సిపల్ కార్మికులకు ఈ నెల వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 6న మొహర్రం పండుగ ర్యాలీ ఉంటుదని, ఈ పండుగను ఘనంగా కార్మికులు జరుపు కుంటారని కమిషనర్ సివిన్ రాజుకి ఎస్. ఐలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎ.నారాయణ రెడ్డి, యూని యన్ సలహా సలహాదారులు జి.చంద్రశేఖర్, యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శులు కె.ఊషన్న, డి.అశోక్, కోశాధికారి ఉప్పరి సురేష్, శ్రీను, ఎన్. నా గరాజు ఉన్నారు.

# ఎంఈఓకు సమ్మె నోటీసు అందజేత



**బెల్లంపల్లి, జూలై 3 (ప్రజాజ్యోతి):** ఈనెల 9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును గురువారం సీఐటీయు ఆధ్వర్యంలో తాండూరు మండల ఎంఈఓకు అందజేశారు. సమ్మెలో పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొంటారని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారామ్ తెలిపారు. అనేక పోరాటలతో సాధించుకున్న 44 లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం 4 కోడ్‌లుగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.

# సమ్మెను విజయవంతం చేయాలి



**రామకృష్ణాపూర్, జూలై 3 (ప్రజాజ్యోతి):** ఈ నెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు కోరారు. ఈసందర్భంగా గురువారం రామకృష్ణాపూర్ సిహెచ్పి లో సమ్మె వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ అలీ మాట్లాడుతూ జాతీయ సంఘాలన్నీ కలిసి సమ్మెకు పిలుపునిచ్చాయని 44 కార్మిక చట్టాలను నాలుగు కొడులుగా చేస్తూ కార్మికులను, కార్మిక హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమ్మె పిలుపునిచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్, ఐఎఫ్టియుసి,కార్మిక నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పచ్చదనం పెంపుదలకు కన్హా ఆశ్రమం

- పచ్చదనంతో పాటు స్థానికుల భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు
- బొగ్గు రవాణా బెల్టుల పక్కన పెద్ద ఎత్తున మొక్కల పెంపకం
- సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్




**రామకృష్ణాపూర్, జూలై 3 (ప్రజాజ్యోతి):** సింగరేణి గని ప్రాంతంలో పచ్చదనాన్ని పెద్ద ఎత్తున పెంచాలన్న కేంద్ర పర్యావరణ అటవీ శాఖల ఆదేశాలకు అనుగుణంగా సింగరేణి సంస్థ గనుల ప్రాంతంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటడానికి, పలు రకాల పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి ప్రముఖ యోగా,పర్యావరణ పరిరక్షణ సంస్థ హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ (కన్హా ఆశ్రమం) వారితో సింగరేణి సంస్థ ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం హైదరాబాద్ కు సమీపంలోని కన్హా శాంతి వనం ఆశ్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సమక్షంలో ఈ ఒప్పందం పై సింగరేణి సంస్థ నుండి సీఎండీ ఎన్.బలరామ్, హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ నుండి డైరెక్టర్ సంజయ్ సెహగల్ సంతకాలు చేశారు. ఇదే తరహా ఒప్పందాన్ని కోల్ ఇండియా కూడా హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ తో కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం సింగరేణి ప్రాంతంలో కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేసి, పెద్ద ఎత్తున మొక్కలను నాటడం, పెంచడంతో పాటు ఎకో పార్కులను నిర్మించడం, వర్షారణ్యాలు, హరిత కంచెల ఏర్పాటు వంటి పర్యావరణహిత చర్యలు చేపట్టనున్నారు. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖల ఆదేశం మేరకు ఈ చర్యలను మరింత ఉధృతం చేసేందుకు కన్హా ఆశ్రమం (హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్) వారితో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థ విస్తరించి ఉన్న ఆరు జిల్లాలలో అవసరమైన చోట ఈ తరహా పర్యావరణహిత చర్యలు చేపట్టడానికి కన్హా ఆశ్రమ సహకారాన్ని తీసుకోవడానికి ఈ ఒప్పందం అవకాశం కల్పిస్తుంది అన్నారు. కన్హా ఆశ్రమం వారు యోగా కార్యక్రమాలు, పర్యావరణహిత చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి మంచి పేరును సాధించారని, ఈ సంస్థతో కలిసి సింగరేణిలో పర్యావరణహిత సమాజహిత కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర బొగ్గు శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే, బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేంద్ర బ్రార్, సింగరేణి డైరెక్టర్ పా గౌతం పొట్రు పాల్గొన్నారు.

# బాధితుడిని పరామర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 3 (ప్రజాజ్యోతి):** ఉట్నూర్ మండలం ఉమ్రి గ్రా మానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు తిత్రే గోవింద్ సో దరుడు తిత్రే జైసింగ్ ఇటీవల నాగాపూర్ సమీపంలో ద్విచక్ర వాహనంపై నుంచి పడి తీవ్ర గా యాల పాలయ్యాడు. ఈ మేర కు ఆయన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుప త్రిలో చికిత్స పొందు తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క గురువారం ఆసుపత్రికి వెళ్లి జైసింగ్‌ను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జై సింగ్ త్వరగా కోలుకోవాలని ఆ కాంక్షించారు.

# నాణ్యమైన సేవలను ప్రజలకు అందించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**లక్ష్మణ చాంద, జూలై 3 (ప్రజా జ్యోతి) :** ప్రజలకు విద్య వైద్యం వ్యవసాయ రంగాల్లో నాణ్యమైన సేవలను అందించేందుకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం రోజున లక్ష్మణ చాంద మండల కేంద్రంలో పర్యటించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రి, అంగన్వాడీ కేంద్రాలు, ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన సదుపాయాలు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. వర్షాకాలం కావడంతో పారిశుద్ధ్యం మెరుగు పరిచి రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని వైద్యులకు సూచించారు. జడ్పీ పాఠశాలను సందర్శించి మిడ్డే మిల్ ఉపాధ్యాయ హాజరు విద్యార్థులతో ఇంగ్లీషు, గణిత పాఠాలు చేయించి వారిని ప్రోత్సహించారు. వన మహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారం, బొమ్మలు, పుస్తకాలు అందుబాటులో ఉంచాలన్నారు. శిథిలావస్థకు చేరిన భవనాలను తొలగించాలన్నారు. గ్రోమోర్ ఎరువుల దుకాణంలో నిల్వలు, రిజిస్టర్లు, విక్రయ వివరాలు తనిఖీ చేసిన కలెక్టర్ రైతులకు నకిలీ విత్తనాలను మందులను విక్రయించ వద్దని అన్నారు. రైతులకు ఎరువులు, మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యవసాయ అధికారులను సంప్రదించి వారి సూచనల మేరకు రైతులు అవసరాన్ని బట్టి పంటలకు ఎరువులని వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రామారావు, జిల్లా వైద్యాధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎంఈఓ అశోక్ వర్మ, ఏ డి ఏ విద్యాసాగర్, ఏవో వసంత్ రావు, ఏఈఓ పవిత్ర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నీళ్ల చారుతో నిండేనా కడుపు



- ఎస్సీ విద్యార్థుల హాస్టల్ పై ఇంత నిర్లక్ష్యమా?
- నాణ్యత లేని భోజనం
- నిద్రపోతున్న అధికారులు
- కాలే కడుపులతో విద్యను అభ్యసించడం సాధ్యమేనా
- విద్యార్థిని బెదిరించిన హాస్టల్ ఇన్చార్జ్
- పరిశుభ్రతను పట్టించుకోని తనం
- ప్రశ్నిస్తే పంపిస్తాం
- బోథ్, ఏఐఎస్ఎఫ్ శాఖ అధ్యక్షుడు మున్సిఫ్



**బోథ్, జూలై 3 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రం లోని ఎస్.టీ. హాస్టల్ లో విద్యార్థులకు పెట్టే భోజనంలో పురుగులు రావడం చాలా బాధాకరం అని గురువారం బోథ్ ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు మున్సిఫ్ విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్షిప్ మాట్లాడుతూ నీళ్ల పప్పు పెట్టడం అన్నము సుద్ద సుద్దగా ఉడకడంఈ విషయాన్ని ఓ విద్యార్థి హాస్టల్ ఇంచార్జ్ ని ప్రశ్నించగా, సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న అధికారి ఆయనకు టీసీ ఇస్తానని బెదిరించడం మరింత గమనించదగ్గ విషయం. ఈ వ్యవహారాన్ని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ బోథ్ యూనిట్ తీవ్రంగా ఖండిస్తోంది. విద్యార్థులు తినే ఆహారం పరిశుభ్రంగా ఉండాలన్నది ప్రాథమిక హక్కు. ఇది తక్కువగా చూసే ప్రశ్న కాదు. విద్యార్థులను భయపెట్టడం, టి సి ఇస్తానని బెదిరించడం పూర్తిగా అన్యాయమైనది, రాజ్యాంగ విరుద్ధమైనది. హాస్టలపరంగా ఏఐఎస్ఎఫ్ ప్రభుత్వానికి పలు డిమాండ్లను చేశారు. ముఖ్యంగా బోథ్ ఎస్.టీ. హాస్టల్ లో భోజన నాణ్యతపై తక్షణ విచారణ జరపాలి. విద్యార్థిని బెదిరించిన హాస్టల్ ఇంచార్జ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు సామాజిక సంక్షేమ శాఖ ద్వారా తనిఖీలు జరపాలన్నారు. ఈ విషయంపై వారం లోగా చర్యలు తీసుకోకపోతే, ఏఐఎస్ఎఫ్ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. అలాగే జిల్లా కలెక్టర్ సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఎల్ నరేష్, శ్రీకాంత్, నితీష్ పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలి



- గ్రామాల్లో నిఘా నేత్రాలు ఏర్పాటు అయ్యేలా చూడాలి
- అసాంఘిక శక్తులను అణచివేయాలి
- రానున్న పంచాయతీ ఎన్నికల దృష్ట్యా పూర్తిగా సంసిద్ధమై ఉండాలి.
- ఎటువంటి పెండెన్సీ లేకుండా నిర్వహించాలి.
- మండలంలో గంజాయి లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.
- అసంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలి.
- పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా నడుచుకోవాలి
- అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**బోథ్, జూలై 3 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించి గురువారం జిల్లా ఎస్పీ అఖిల్. ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. మొదటగా పోలీస్ స్టేషన్ ఆవరణ ను పరిశీలించి పరిశుభ్రంగా ఉందని ప్రశంసించారు. పోలీస్ స్టేషన్ నందు రికార్డులను సక్రమంగా నిర్వర్తిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని తెలిపారు. గ్రామాలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ల కేటాయించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్థాయిలో ఎలాంటి సమాచారమైన సేకరించే విధంగా ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా పోలీస్ సిబ్బందిని కేటాయించి, సంబంధిత రిపోర్టులను స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి అందించేలా చూడాలన్నారు. మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలను గంజాయి లాంటి వాటిని మండల పరిధిలో లభించకుండా కఠిన చర్యలతో అరికట్టాలని సూచించారు. వర్టికల్ లను పూర్తిస్థాయిలో వినియోగించుకొని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాలను సందర్శించి సీసీటీవీ కెమెరాల యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. సాయంత్రం సమయాలలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. విలేజ్ హిస్టరీ షీట్లను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని సూచించారు. పోలీసు యూనిఫామ్ అనేది ప్రజలలో గౌరవంగా వ్యవహరిస్తుందని, దాని మర్యాదకు భంగం కలగకుండా చక్కటి యూనిఫామ్ ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ ఎస్ఐ ఎల్ ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్‌లో పారిశుధ్యంపై నిర్ల క్ష్యం

**కృష్ణాకన్స్ ట్రక్షన్స్ టెండర్స్ రద్దు**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 3 (ప్రజాజ్యోతి):** రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్), ఆదిలాబాద్‌లో ఐఎచ్ఎఫ్ఎంఎస్ సేవలను అందిస్తున్న కృష్ణా కన్స్ట్రక్షన్స్, హన్మకొండకు సంబంధించి టెండర్స్ రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రకటించారు. ఇటీవల రి మ్స్ అదిలాబాద్ 30న ఒప్పందాన్ని ముగించినట్లు ఉత్తర్వులు జారీ చేశారు. గత జూన్ 14 న జిల్లా కలెక్టర్ రాజర్షి షా రిమ్స్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన సమయంలో గు ర్తించిన సమస్యలపై షోకాజ్ నోటీసు జారీ చేశారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ విధులలో నిర్లక్ష్యం వహించడం, ఇటీవలే జూన్ 27న ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు రిమ్స్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో కుడా పారిశుద్ధ్య నిర్వహణ లోపంపై కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు . రోగుల బాగోగులతో పాటు పారిశుధ్యంపై దృష్టి పెట్టాలని, పారిశుద్ధ్య కాం ట్రాక్టర్ వినక పోతే తొలగించా లన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి మంత్రి ఆదేశాల మేర కు ఆదిలాబాద్ రిమ్స్- ఐ ఎచ్ ఎఫ్ ఎం ఎస్, కృష్ణ కన్స్ట్రక్ష న్స్, హన్మకొండ యొక్క ప్రస్తుత కాంట్రాక్ట్/ఏజెన్సీని రద్దు చేయ డం జరిగిందని కలెక్టర్ తెలిపా రు.

# మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి కూలిన ఓపెన్ బావి



**ఆందోళనలో బాధిత రైతు ...ఆదుకోవాలని డిమాండ్**

**కడెం, జూలై 3 (ప్రజాజ్యోతి):** కడెం మండలం లక్ష్మీ పూర్ శి వారులోని పంట పొలాల వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి గ్రామానికి చెందిన చొప్పదండి రాజం అనే రైతు బావిలోకి నీటి తాకిడితో బావి కూలిపోయి పంట పొలంలోని భూమి కొట్టుకుపోయి కోతకు గురైందని బా ధిత రైతు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. 6 లక్షల రూపా యలు పెట్టి తవ్వించిన బావి కూలడంతో తమ పంట చేను కు నిరందించడం ఎలాగని రై తు ఆందోళన చెందు తున్నా డు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోక పోవ డం తోనే తమకు ఇలా నష్టం జరి గిందని రైతు వాపోయాడు. వెంటనే ప్రభుత్వం స్పందించి తమకు న్యా యం చేయాలని రైతు ప్రభుత్వాన్ని కోరారు.

# లాసెట్ ర్యాంకర్‌కు సన్మానం



**బోథ్, జూలై 3 (ప్రజాజ్యోతి):** లాసెట్‌లో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించిన రుతికా వారి తల్లిదండ్రులను బోథ్ పట్టణానికి చెందిన ముజాకీర్ శాలువాతో సన్మానించారు. ర్యాంకు సాధించి మారుమూల బోథ్ పట్టణ పేరును రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకొస్తూ భవిష్యత్తులో వారు అనుకున్న రంగంలో మంచి విజయం సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు.